
6లో

## ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న కేసీఆర్

::: రేవంత్‌రెడ్డి

# నవతరం

తెలంగాణ రౌండప్

మంగళవారం, జనవరి 3, 2023 పేజీలు :6

## కనువిందు చేసిన

# ఉత్తర ద్వార దర్శనం


4లో





## బిఆర్ఎస్, బిజెపి పార్టీలు నా ఫోన్ ట్యాప్ చేస్తున్నాయి

ఎమ్మెల్యే కోనేరు కోనప్ప నీ గుండాగిరి నడవదు

పల్లా రాజేశ్వర్ రెడ్డి రైతులకు క్షమాపణ చెప్పాలి

డా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్
రాష్ట్ర అధ్యక్షులు, బహుజన్ సమాజ్ పార్టీ


7లో

## అక్రమ నిర్మాణాలపై ఎవరికి వారే వసూల్ రాజా..

కూకట్ పల్లి సర్కిల్ లో భారీగా అక్రమ నిర్మాణాలు

నోటీసుల వరకే పరిమితం. కూల్చివేయరు

ఎచ్ఎంటి హిల్స్ లో అక్రమ నిర్మాణదారునికి టౌన్ ప్లానింగ్ అధికారులు నా సన్నిహితులు అని గట్టిగానే చెప్తున్నాడు నా అక్రమ నిర్మాణం పై మీరు ఫిర్యాదు చేసుకోండి ఇక్కడ వచ్చేది టౌన్ ప్లానింగ్ అధికారులే వారందరూ నా సన్నిహితులే నా బిల్డింగ్ పై ఏలాంటి చర్యలు తీసుకోరు వారికి కావలసిన ముడుపులు ముట్ట చెప్పాము మీరు ఏమైనా చేసుకోండి అంటూ గట్టిగానే చెబుతున్నాడు సదురు బిల్డర్



## అయ్యప్ప స్వామి నామ స్మరణలతో మారుమోగిన చర్లపల్లి


6లో

# బిడ్డ బైరి నరేష్ ఖబర్దార్

**హిందూ దేవుళ్ళ మీద అనుచిత వ్యాఖ్యలు చేసిన నరేష్ ని వెంటనే అరెస్ట్ చేయాలి.**

**వెంటనే వాడి మీద పి.డి యాక్ట్ వేయాలని కోరిన నవోదయ యూత్ అసోసియేషన్**





ఉప్పల్, చిల్కనగర్, డిసెంబర్ 31(నవతరం ): హిందూ దేవుళ్ళ మీద అయ్యప్ప స్వామి మీద అనుచిత వ్యాఖ్యలు చేసిన బైరి నరేష్ మీద వెంటనే పి. డి యాక్ట్ నమోదు చేయాలని కోరారు చిల్కనగర్ లోని నవోదయ యూత్ సభ్యులు. మొన్న కొడంగల్ లో జరిగిన సభలో బైరి నరేష్ అనే నాస్తికుడు హిందూ దేవుళ్ళ మీద అనుచిత వ్యాఖ్యలు చేయడం తో దుమరం చెలరేగింది. అయ్యప్ప జన్మ గురించి మాట్లాడుతూ హిందూ సామజిక వర్గాని అవమాన పరుస్తున్నాడని వాపోయారు. నవోదయ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు నరేష్ మాట్లాడుతూ ఇలాంటి దుర్మార్గపు చర్యలకు పాల్పడిన బైరి నరేష్ అనే నాస్తికుడి మీద పి. డి యాక్ట్ నమోదు చేయాలనీ కోరారు. నాస్తికుడు అయితే దేవుళ్ళను నమ్మకపోతే పోనీ కానీ హిందూ సమాజాన్ని దేవుళ్లను తిట్టడం పరిపాటు అయిన ఈ వెధవలని కఠినంగా శిక్షచించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నవోదయ యూత్ సభ్యులు, అయ్యప్ప మాల దారణ భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## రమణ కుటుంబానికి సహాయం అందించిన బండారు లక్ష్మరెడ్డి.

## చిరు సహాయం అందచేసిన ఇర్షాద్ ఖాన్

ఉప్పల్, జనవరి 2, (నవతరం): ఇటీవలే రోడ్ ప్రమాదంలో రెండు కాళ్లు కోలుపోయిన మహిళకు సహాయం అందజేశారు ఉప్పల్ తెరాస నాయకుడు బండారు లక్ష్మ రెడ్డి. రమణ అనే మహిళా నాచారం లోని అంబేద్కర్ నగర్ లో నివాసం ఉంటున్న పేద కుటుంబం. రమణ ఒక ప్రైవేట్ హాస్టల్ లో ఆయా గా పంచేస్తున్న సమయంలో రోడ్ ప్రమాదం లో రెండు కాళ్లు కోల్పోయింది. ఈ కటిక పేదరికంలో ఇలా జరిగిందని బాధ పడ్తున్న సమయంలో దాతలు కొందరు స్పందించి సహాయం చేయడం మొదలు పెట్టారు. ఇందులో భాగంగా తెరాస నాయకుడు బండారు లక్ష్మ రెడ్డి ( బి ఎల్ ఆర్ ) ట్రస్ట్ ద్వారా చాలా మందికి సహాయం చేసారు. అందులో భాగంగానే శనివారం వెళ్లి తనకు తోచిన సహాయం ధన రూపేణా చేసారురాబోయే కాలంలో కూడ పిల్లల చదువలకు కానీ ఉద్యోగ విషయం లో తప్పక సహాయం చేస్తానని హామీ ఇచ్చారు. లక్ష్మ రెడ్డి తో పాటు ఇర్షాద్ ఖాన్ (ఉప్పల్ ఖాన్ ) కూడ తనకు తోచినంత సహాయం చేసారు.



## హేమనగర్‌లో ఘనంగా అయ్యప్ప 18వ మహా పడిపూజ

మేడిపల్లి, (నవతరం ):బోడుప్పల్ హేమ నగర్ లో రమణ మూర్తి, వై సుబ్బారావు గురు స్వాములు ఆధ్వర్యంలో కోదండ రామయ్య గురుస్వామి18వ మహా పడిపూజ అంగరంగ వైభవంగా జరిగింది . గంగపుత్ర నర్సింగరావు భజన మండలిపాటలతో హేమ నగర్ ప్రాంతంలో అయ్యప్ప నామస్మరణం మారుమోగింది ఈ సందర్భంగా స్థానిక కార్పొరేటర్ లు బొమ్మకు బాలయ్య సుగుణ, కృపాసాగర్ తో పాటు వివిధ ప్రముఖులు హాజరయ్యారు వారిని ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో స్థానిక గురు స్వాములు, దాసరి కృష్ణ , రాజలింగం, అమృత రావు, గోపు సదానంద్, కందాడి శ్రీనివాస్ రెడ్డి, పొట్లూరి నరసింహ, నాంపల్లి చంద్రశేఖర్, దాసరి నరసింహ, ఐలయ్య, రామకృష్ణ, మోహన్, తిరుపతి రెడ్డి, వాసు గురు స్వాములతో పాటు స్థానిక భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రసాదాలను స్వీకరించారు



## చిల్లర రాజకీయాలు మానుకోండి

### వ్యక్తిగతంగా జరిగిన గొడవను నా మీద రుద్దడం ఎంతవరకు సబబు : ఈశ్వర్‌రెడ్డి

మేడిపల్లి, జనవరి 2, (నవతరం ):వ్యక్తిగతంగా జరిగిన గొడవ నా మీద రుద్దే ప్రయత్నం చేసారని వాపోయారు పీరజాదిగూడ 3 వ డివిజన్ కార్పొరేటర్ భర్త తెరాస నాయకుడు ఈశ్వర్ రెడ్డి. వివరాలోకి వెళ్తే పీరజాదిగూడ కార్పొరేటర్ భర్త మా దగ్గర డబ్బులు డిమాండ్ చేసారని. ఇది తెలుసుకొని మమల్ని బెదిరించి మా పై దాడి చేసారని ఆదివారం పోలీస్ స్టేషన్ లో కంప్లైంట్ ఇచ్చారని తెలిపారు ఫిర్యాదు దారుడు పద్మ రెడ్డి. అయితే ఇదే విషయం పై వివరణ ఇచ్చారు 3 వా డివిజన్ తెరాస నాయకుడు బైటింటి ఈశ్వర్ రెడ్డి. ఈశ్వర్ రెడ్డి మాట్లాడుతూ అసలు వ్యక్తిగతంగా జరిగిన గొడవను నా మీద రుద్దె ప్రయత్నం చేసారని తెలిపారు. కొందరు వ్యక్తులు తను వార్డ్ లో జరిగే అభివృద్ధి చూసి ఓర్వలేక ఇలాంటి చిల్లర రాజకీయాలు చేస్తున్నారని ఘాటుగా విమర్శించారు. తాను గాని తన అనుచరులు కానీ ఎవరైన డబ్బులు తీస్కుంటునట్లు ఆధారాలతో నిరూపిస్తే రాజకీయ సన్యాసానికి సిద్దమని తెలిపారు. ఇప్పటికైనా ఆ పెద్దమనుషులు ఇలాంటి దుర్మార్గపు చర్యలు మానుకోవాలని సూచించారు. ఆ రోజు జరిగిన గొడవ ఒకటి అయితే వేరే విదంగా ప్రచారం చేసారని, ఇప్పటికైనా ఆ సెక్షన్లు చూస్తే అర్ధం అవుతుందని తెలిపారు.



## ప్రగతి భవన్ వెళ్తున్న కాంగ్రెస్ నాయకులను అడ్డుకున్న పోలీసులు

### అక్రమ నిర్బంధాలతో ఉద్యమాలను ఆపలేరు : నిమ్మ రమేష్

మెదక్, జనవరి 2నవతరం ప్రతినిధి : రాష్ట్ర పోలీస్ శాఖ లోని ఉద్యోగ నియామకాల్లో, రాత పరీక్షలో తప్పులు దొర్లడం, ఈవెంట్లలో లాంగ్ జంప్ లో దూరాన్ని పెంచడం వలన అభ్యర్థులకు అన్యాయం జరిగిందని శనివారం నాడు హైదరాబాద్ బేగంపేట లోని ప్రగతి భవన్ ముట్టడికి బయల్దేరి వెళ్తున్న టేక్మాల్ మండల కాంగ్రెస్ నాయకులను టేక్మాల్ మండల పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా టేక్మాల్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు నిమ్మ రమేష్ మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం అక్రమ నిర్బంధాలతో,అక్రమ అరెస్ట్ లతో ఉద్యమాలను ఆపలేరని రమేష్ పేర్కొన్నారు.



## కాంగ్రెస్ నాయకులను ముందస్తు అరెస్టులు

ములకలపల్లి, జనవరి 2(నవతరం): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం ములకలపల్లి మండల కేంద్రంలో కేంద్రం గ్రామాభివృద్ధి కోసం పంచాయతీలకు విడుదల చేసిన నిధులను గ్రామ సర్పంచులకు తెలియ పరచకుండా నిధులను మళ్లించిన అంశంపై విషయంపై తెలంగాణ రాష్ట్ర పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి హైదరాబాద్ నగరంలో ఇందిరా పార్కు వద్ద సోమవారం నాడు ధర్నాకు పిలుపునిచ్చారు అందుకుగాను అశ్వరావుపేట నియోజకవర్గంలోని ముల కలపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులను ములకలపల్లి పోలీస్ స్టేషన్ లో ముందస్తు అరెస్టు చేశారు. ఈ కార్యక్రమంలో అరెస్టు చేసిన వారిలో ములకలపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పేటేటి. నర్సింహా రావు, పాలకుర్తి, రవి, యూత్ ప్రెసిడెంట్ ఎండీ. జాహిర్ ఉద్దీన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొప్పుల రాంబాబు, సడియం. ప్రసాద్, బండి. ధర్మరాజు, కొండ్రు. భాస్కర్, పొడియం. రాజారావు, సున్నం. నాగేష్, సున్నం. నాగరాజు, పెండ్యాల. నాగు, వనమా. విశ్వేశ్వరావు, పూనెం. వెంకటేష్, నాగరాజు పాల్గొన్నారు.

## రంగయ్య అనే వృద్ధుడి అదృశ్యం

### ఐదు రోజులైనా ఆచూకీ లభ్యం అవ్వలేదు



ఉప్పల్, జనవరి 02,(నవతరం): ఉప్పల్ మండలం లోని రమంతపూర్ లోని లక్ష్మి నారాయణ కాలనీ లో వృద్ధుడి అదృశ్యం కలకలం రేపింది. ఐదు రోజులకింద రమంత పూర్ నివాసం నుండి బాయిలుదేరిన వృద్ధుడు తప్పిపోయాడు బత్తుల రంగయ్య (85) గత నెల 28వ తారీకు నాడు ఇంట్లోనుండి నీలం రంగు చొక్కా వేసుకొని బయలుదేరాడు అని తెలిపారు. ఆచూకీ తెలిసిన వారు తమను కింద నంబర్లను సంప్రది ంచాలని కోరారు. 98488 60514, 9908803721. ఉప్పల్ పోలీస్ స్టేషన్ లో ఎఫ్ ఐ ఆర్ కూడ నమోదు అయిందని తెలిపారు.



## అంగరంగ

## వైభవంగా వైకుంఠ ఏకాదశి ఉత్సవం

భద్రాచలం, జనవరి 2(నవతరం): భద్రాచలం పట్టణంలోని అహోబిల మఠం శ్రీ లక్ష్మినరసింహ స్వామి వారి సన్నిధిలో సోమవారం ముక్కోటి ఉత్సవాలు అంబరాన్నంటాయి. దేవదేవుడు శ్రీదేవీ, భూదేవి సహితంగా దివినుండి భువికొచ్చినట్లుగా భక్తుల హృదయాలు తన్మయత్వంతో నిండిపోయేలా ఏర్పాట్లు చేశారు. ఆలయ ప్రధానార్చకులు కృష్ణ చైతన్య స్వామి వేదమంత్రాలతో ఆలయ ప్రాంగణమంతా సవ్వడితో మారు మ్రోగింది. దూర ప్రాంతాల నుండి వచ్చిన భక్తులకు శ్రీ నృసింహ సేవా వాహిని బృందం ఆధ్వర్యంలో ప్రసాద వితరణ చేశారు. ఎంతో మంది నృసింహ సేవా వాహిని సంస్థ సభ్యులు భక్తులకు తమ తమ సేవలను అందించారు. నడవలేని వృద్దులకు, చిన్నారులకు సంస్థ సభ్యులే వెళ్లి ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు కృష్ణ చైతన్య స్వామి, వేద పండితులు శ్రీనివాసశర్మ, శ్రీధర్ స్వామి వర్షిత్ స్వామి, నృసింహ సేవావాహిని సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## టియుడబ్ల్యూజే

## మహాసభకు హరీష్ రావుకు ఆహ్వానం

మెదక్, జనవరి 2(నవతరం): హైదరాబాద్ నగరంలో జరగనున్న రాష్ట్ర మహాసభలకు హాజరుకావాలని మంత్రి హరీష్ రావు ని మీడియా అకాడమీ చైర్మన్, టియుడబ్ల్యుజే రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుతి సాగర్ ఆహ్వానించరు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు వెంకటేశ్వర్లు , భాస్కర్ ,శ్రీధర్, ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, జిల్లా నాయకులు యోగానంద రెడ్డి, థారా సింగ్ ,వేణు, కరుణాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఫొటో స్టూడియో ను ప్రారంభించిన మాజీ డిప్యూటీ సీఎం దామోదర్ రాజానర్సింహా

మెదక్, జనవరి 2(నవతరం ప్రతినిధి): టేక్మాల్ మండల కేంద్రం స్థానిక (నాలుగు రోడ్ల కూడలి)చౌరస్తా వద్ద షేక్ అసిఫ్ ఆధ్వర్యంలో కొత్తగా ఏర్పాటు చేసిన ఫోటో స్టూడియోను మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎలక్షన్ మనేజ్మెంట్ చైర్మన్ శ్రీ దామోదర్ రాజనర్సింహ మరియు త్రిష గురువారం నాడు ప్రారంభించారు. తదనంతరం ఎల్లంపల్లి గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాజేశ్వర్ గౌడ్ సోదరుడు అశోక్ గౌడ్ ఇటీవల కాలంలో అనారోగ్యంతో మరణించిన విషయం తెలిసినదే.వారి కుంటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటానని బరోస కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నిమ్మ రమేష్ , యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సంగమేశ్వర్ గౌడ్,వైస్ ఎంపీపీ మంజుల రాజు గౌడ్, మజర్, సీనియర్ నాయకులు మానికిషన్,సుధాకర్, మల్లారెడ్డి,సత్యనారాయణ, మోహన్,విష్ణువర్ధన్ రెడ్డి,దుర్గ గౌడ్,తుకరాం గౌడ్,ఆకులపల్లి పాపయ్య,రామగళ్ల అంజయ్య, సాగర్, కిశోర్,భరత్, సుబ్బారావు,ఎస్టీ సెల్ నాయకులు సేవాలాల్, యువజన కాంగ్రెస్ నాయకులు సర్వని లక్ష్మణ్ సిద్దు, హరి ప్రసాద్,సంగమేశ్వర్ పలువురు పాల్గొన్నారు.



# అక్రమ నిర్మాణాలపై ఎవరికి వారే వసూల్ రాజా..



## కూకట్ పల్లి సర్కిల్ లో భారీగా అక్రమ నిర్మాణాలు నోటీసుల వరకే పరిమితం.కూల్చివేయరు

**ఎచ్ఎంటి హిల్స్ లో అక్రమ నిర్మాణదారునికి టౌన్ ప్లానింగ్ అధికారులు నా సన్నిహితులు అని గట్టిగానే చెప్తున్నాడు నా అక్రమ నిర్మాణం పై మీరు ఫిర్యాదు చేసుకోండి ఇక్కడ వచ్చేది టౌన్ ప్లానింగ్ అధికారులే వారందరూ నా సన్నిహితులే నా బిల్డింగ్ పై ఏలాంటి చర్యలు తీసుకోరు వారికి కావలసిన ముడుపులు ముట్ట చెప్పాము మీరు ఏమైనా చేసుకోండి అంటూ గట్టిగానే చెబుతున్నాడు సదురు బిల్డర్**

కూకట్ పల్లి, జనవరి 02(నవతరం): జిహెచ్ఎంసి పరిధిలో అన్ని సర్కిళ్ళ టౌన్ ప్లానింగ్ రూల్స్ ఒకలా ఉంటే ఒక్క కూకట్ పల్లి సర్కిల్ కి మాత్రం ప్రత్యేక రూల్స్ ఉన్నాయి. కూకట్ పల్లి సర్కిల్ లో టౌన్ ప్లానింగ్ అధికారుల పనులు శూన్యం.అక్రమ వసూళ్లలో ఉన్న బాధ్యత పనులల్లో లేదు. ఎవరికి వారు వారి బాధ్యతను తప్పించుకొని ఒకరి మీద ఒకరు చెప్పుకుంటున్నారు.ఎవరికి వారు బాధ్యతయుతంగ ప్రవర్తించకపోవడం వల్ల ఇదే అదునుగా అక్రమ నిర్మాణాదారులు అడ్డగోలుగా అక్రమ నిర్మాణాలు చేస్తున్నారు. ఎవరికి వారు వసూల్ రాజాలు అయ్యారే తప్ప ఏ ఒక్క అధికారి అక్రమ నిర్మాణాల మీద చర్యలు తీసుకోవడం లేదు. హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని హెచ్ఎంటి హిల్స్ లో అక్రమ నిర్మాణం చేపడుతున్నారు. ఆ భవన నిర్మాణానికి మున్సిపాలిటీ నుంచి జి ప్లస్ టు అనుమతులు పొంది అదనపు రెండంతస్తులు, పెంట్ హౌస్ నిర్మించారు. ఆ భవనానికి అదనపు ఫ్లోర్లకు అనుమతులు లేవని టౌన్ ప్లానింగ్ అధికారులకు తెలిసి నెలలు గడు స్తోంది. కానీ చట్టరీత్యా చర్యలు తీసుకోలేదు. సదర్ బిల్డర్ జిహెచ్ఎంసి అధికారులు అంతా తమ సన్నిహితులని చెప్పుకుంటూ అక్రమ నిర్మాణం నిర్మిస్తున్నారని స్థానికులు వాపో తున్నారు. అంతేకాకుండా వివేకానంద నగర్ డివిజన్ కమల ప్రసన్న నగర్ లో నాలుగు అంతస్తుల అక్రమ నిర్మాణం చేపడుతున్నారు. ఇవి మచ్చుతునకలే అని చెప్పుకోవచ్చు. ఇంకా సర్కిల్ మొత్తం కలిపి కొన్ని వందల్లో అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారు. వీటి మీద ఫిర్యాదులు వచ్చినా కూడా అధికారుల మౌనం పై సర్వత్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. భారీగా ముడుపులు ముడుతున్నాయనే నిరం తర ఆరోపణలు ప్రతి రోజు వస్తున్నా..కళ్ళ ముందు కొన్ని వందల అక్రమ నిర్మాణాలు కనిపిస్తున్నా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహ రిస్తున్నారు. ఖజానాకు వచ్చే ఆదాయాన్ని కాపాడాల్సిన ప్రభుత్వ అధికారులే దాన్ని గాలికి వదిలేసారు. తమ హాయంలో అక్రమ నిర్మాణా లను సహించేది లేదంటూ ప్రభుత్వ పెద్దలు పదేపదే ప్రకటనలు చేశారు. ఇందుకోసం రకరకాల చట్టాలు కూడా తీసుకువచ్చారు.



కానీ ప్రయోజనం మాత్రం శూన్యం. ప్రభుత్వ చట్టాలు ప్రకటనలు పేపర్లకే పరిమితమవు తున్నాయి. ఇప్పటికైనా జిహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్ అధికారులు స్పందించి ప్రభుత్వ ఆదా యాన్ని కాపాడి అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# కనువిందు చేసిన ఉత్తర ద్వార దర్శనం









భద్రాచలం, జనవరి 2(నవతరం): వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జాయింట్ కలెక్టర్, భద్రాచలం ఆర్డీవో ఇతర శాఖల అధికారులు, పోలీస్ శాఖ సిబ్బంది సమన్వయంతో పనిచేయడం వలన ఉత్తర ద్వార దర్శనం కార్యక్రమం సజావుగా పూర్తయిందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అనుదీప్ అన్నారు. సోమవారం ఉదయం భద్రాద్రి సీతారామచంద్రస్వామి ఆలయంలో మంగళవాయిద్యాలు, వేదగోష నడుమ తెరుచుకున్న వైకుంఠ ద్వారం భక్తులందరికీ కనువిందు చేసిందని అన్నారు. స్వామివారిని ఉదయం 5. 01 గంటల నుంచి 5. 11 గంటల వరకు వినతా సుత వాహన కీర్తన నాదస్వరం చేశారని, 5. 11 గంటల నుంచి5. 21 గంటల వరకు ఆరాధన శ్రీ రామ షడక్చరి మంత్ర సంపుటిత అష్టోత్తర శతనామార్చన నిర్వహించారన్నారు. 5. 30 గంటల నుంచి 5. 40 గంటల వరకు స్థానాచార్యులచే ద్వారా దర్శన ప్రాశస్తం చెప్పిన తరువాత, 108 వత్తులతో హారతినిస్తూ శరణాగతి గద్య విన్నపం చేసిన అనంతరం 6 గంటలకు అదిగో కోదండపాణి కీర్తనతో వైకుంఠ ద్వారం నుంచి శ్రీ స్వామివారి ఉత్తపన జరిపి ఆ తర్వాత భక్తులకు స్వామివారి మూలవరుల దర్శనం కల్పించారన్నారు. ఆ తర్వాత శ్రీసీతారామచంద్ర స్వామి వారి ఉత్తర ద్వార దర్శనం కార్యక్రమం సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు దగ్గర ఉండి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా కన్నులపండుగగా జరిగిన కార్యక్రమాన్ని భక్తులతోపాటు జడ్పీ చైర్ పర్సన్ కోరం కనకయ్య, భద్రాచలం ఎమ్మెల్యే పోదెం వీరయ్య, ఎమ్మెల్సీ తాతా మధు, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి గౌతమ్ పోట్రు, ఎస్పీ వినీత్, ములుగు జిల్లా కలెక్టర్ కృష్ణ ఆదిత్య దంపతులు, ఉత్తర ద్వార దర్శనం ఘట్టాన్ని తిలకించారన్నారు. ముక్కోటి ఏకాదశి వైకుంఠ ద్వార దర్శనమునకు ప్రజలు భక్తిభావంతో జిల్లా నుండి గాక ఇతర రాష్ట్రాల నుండి వచ్చారని, వారికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా వసతి సౌకర్యాలు కల్పించామని, భక్తులకు అన్ని రకాల సౌకర్యాలు ఏర్పాటు చేశారన్నారు. ముఖ్యంగా రెవిన్యూ, రక్షణ శాఖ, ప్రభుత్వ ఉద్యోగులు వారి సిబ్బంది కృషి వలన ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముక్కోటి ఉత్సవాలు ఘనంగా జరిపి పూర్తి చేశారన్నారు. ప్రభుత్వ యంత్రాంగం భక్తులను కట్టడి చేయడం జరిగిందని, భక్తులు కూడా సహకరించారని, అలాగే త్వరలో రాబోయే శ్రీ సీతారామచంద్ర స్వామివారి శ్రీరామనవమి, పట్టాభిషేకం జరుపుకుందామని, దానికి శ్రీసీతారామ చంద్ర స్వామి కరుణ కటాక్షాలు మనందరిపై ఉండాలని ఆ దేవదేవుడిని మనసారా కోరుకుంటున్నానన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ రోహిత్ రాజ్ దేవస్థానం ఈవో శివాజీ, భద్రాచలం ఆర్డీవో రత్న కళ్యాణి, భద్రాచలం తాసిల్దార్ శ్రీనివాస్ యాదవ్ ఇతర శాఖల అధికారులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.










# బీజేపీపై మండిపడ్డ మంత్రి కేటీఆర్



హైదరాబాద్, నవతరం వెబ్ డెస్క్: ఎమ్మెల్యేల కొనుగోలు కుట్ర కేసు సీబీఐకి అప్పగిస్తే సంబరాలు చేసుకున్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పై విరుచుకుపడిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దొంగల ముసుగులు తొలగిపోయాయి. స్కామ్ లోని స్వామీజీలతో సంబంధం లేదన్న వాళ్ళు ఇప్పుడు సంబరాలు చేసుకుంటున్నారు. మాకు సంబంధం లేదని భుజాలు తడుముకున్నోళ్లు దొంగలను భుజాలపై మోస్తున్నారు. కుట్ర కేసు తమ జేబు సంస్థ సీబీఐకి చిక్కినందుకే కిషన్ రెడ్డి సంబరమా అని ప్రశ్నించారు. ఒకప్పుడు సీబీఐ అంటే కాంగ్రెస్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ ఇప్పుడు సెంట్రల్ బీజేపీ ఇన్వెస్టిగేషన్ అయింది. సీబీఐ దర్యాప్తుతో పాటు దొరికిన దొంగలపై నార్కో అనాలసిస్, లైడిటెక్టర్ టెస్టులకు సిద్ధమా అని కేటీఆర్ సవాల్ చేశారు. ఎమ్మెల్యేల కొనుగోలు కుట్రలపై బీజేపీపై ప్రజాక్షేత్రంలో ఎప్పుడో విచారణ ప్రారంభమైంది, తమ అసమర్ద పాలనతో ప్రజాక్షేత్రంలో బీజేపీ బద్నాం అయింది. హైకోర్ట్ ఎమ్మెల్యేల కొనుగోలు కేసును సీబీఐ కి బదిలీ చేయాలని ఇచ్చిన తీర్పుపైన సంబరాలు చేసుకున్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, బీజేపీ పార్టీ తీరుపైన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. ఎమ్మెల్యేల కొనుగోలు కేసును సీబీఐ కి అప్పగిస్తే 'బీజేపీ విజయం' అని సంబరాలు చేసుకోవడంలో మర్మం ఏంటో చెప్పాలన్నారు. ఇన్నాళ్లు కలుగులో దాక్కున్న ఎలుకలు మెల్లిగా బయటకు వచ్చాయని, దొంగలు తమ నిజమైన రంగులు బయట పెట్టుకుంటున్నారని ఎద్దేవా చేశారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి కేటీఆర్ పలు ప్రశ్నలు సంధించారు. స్కాములో దొరికిన స్వామీజీలతో అసలు సంబంధమే లేదన్నోళ్లు.. ఈ కుట్ర కేసు సీబీఐకి అప్పగించగానే చంకలెందుకు గుద్దుకుంటున్నరని సూటిగా ప్రశ్నించారు. మీ బండారమంతా కెమెరా కన్నుకు చిక్కినప్పుడే.. మీ వెన్నులో వణుకు మొదలైందని, అప్పుడు భుజాలు తడుముకున్న మీరు.. ఇప్పుడెందుకు వాళ్లను భుజాలపై మోస్తున్నారన్నారు. మీకు ఏ సంబంధం లేకపోతే పలుమార్లు కోర్టుల్లో ఈ కేసు దర్యాప్తును అడ్డుకునే ప్రయత్నం ఎందుకు చేశారన్న కేటీఆర్, సీబీఐకి అప్పగిస్తే అంత ఖుషీ ఎందుకు కిషన్ రెడ్డి గారు, మీ జేబు సంస్థ చేతికి కేసు చిక్కినందుకేనా.. ఈ పట్టలేనంత సంతోషం? 'పంజరంలో చిలుక ' మీరు చెప్పినట్టే పలుకుతుందని చెప్పకనే చెబుతున్నారా? కేసు సీబీఐకి వెళితే మీ 'బారా ఖూన్ మాఫ్' చేసి క్లీన్ చిట్ ఇవ్వడం పక్కా అని,ఇంత పబ్లిగ్గా మాట్లాడుతారా? సీబీఐ సహా వ్యవస్థలన్నింటినీ సంపూర్ణంగా భ్రష్టుపట్టించిన తీరుకు మీ నిస్సిగ్గు ప్రకటనలే నిదర్శనం కాదా..? అని ప్రశ్నించారు. ఒకప్పుడు సీబీఐ కేసు ఇస్తే నిందితులు భయపడే పరిస్థితి ఉండేదని, ఇవ్వాళ సీబీఐకి కేసు అప్పజెప్తే సంబరాలు చేసుకుంటున్నారంటేనే, ఆ సంస్థను బీజేపీ హయాంలో ఎంత నీరుగార్చారో అర్థమవుతుందని కేటీఆర్ అన్నారు. కెమెరాల సాక్షిగా, తెలంగాణ ప్రభుత్వాన్ని కూలదోయడానికి ప్రయత్నించి అడ్డంగా దొరికిన దొంగలు మీరని, రెడ్ హ్యాండెడ్గా దొరికి ఇప్పుడు ఉల్టా చోర్ కొత్వాల్ కో డాంటే అన్నట్టు బీజేపీ వ్యవహారం ఉందన్నారు. దర్యాప్తు సంస్థల దుర్వినియోగంలో బీజేపీ కాంగ్రెస్ నే మించిపోయిందని, ఒకప్పుడు సీబీఐ కేసు ఇస్తే నిందితులు భయపడే పరిస్థితి ఉండేదని, ఇవ్వాళ సీబీఐకి కేసు అప్పజెప్తే సంబరాలు చేసుకుంటున్నారంటేనే, ఆ సంస్థను బీజేపీ హయాంలో ఎంత నీరుగార్చారో అర్థమవుతుందని కేటీఆర్ అన్నారు. కెమెరాల సాక్షిగా, తెలంగాణ ప్రభుత్వాన్ని కూలదోయడానికి ప్రయత్నించి అడ్డంగా దొరికిన దొంగలు మీరని, రెడ్ హ్యాండెడ్గా దొరికి ఇప్పుడు ఉల్టా చోర్ కొత్వాల్ కో డాంటే అన్నట్టు బీజేపీ వ్యవహారం ఉందన్నారు. దర్యాప్తు సంస్థల దుర్వినియోగంలో బీజేపీ కాంగ్రెస్ నే మించిపోయిందని, ఒకప్పుడు సీబీఐని కాంగ్రెస్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ అనే వాళ్లని, ఇప్పుడు దేశప్రజలు సీబీఐని సెంట్రల్ బీజేపీ ఇన్వెస్టిగేషన్ అంటున్నారన్నారు. సీబీఐ దర్యాప్తుతోపాటు దొరికిన దొంగలపై నార్కో అనాలసిస్, లైడిటెక్టర్ టెస్టులకు కూడా సిద్ధమా? అని కేటీఆర్ సవాల్ విసిరారు. దొరికిన ముగ్గురు దొంగలకు లై డిటెక్టర్ టెస్టులు చేస్తే వాళ్లకూ.. మీకు వున్న బంధం ఏంటో తేటతెల్లమైతది.. మీరు దానికి సిద్ధంగా వున్నరా..?అన్న కేటీఆర్ దమ్ముంటే ఈ సవాల్ కు స్వీకరించాలన్నారు. అధికార బలంతో ఏమైనా చేయొచ్చనే కుటిలనీతి బీజేపీది అన్న కేటీఆర్, మీ ఎనిమిదిన్నరేళ్ల పాలనతో మీరు ప్రజాక్షేత్రంలో ఎప్పుడో బద్నాం అయిపోయారు. బీజేపీని కొత్తగా బద్నాం చేయాల్సిన ఖర్మ మాకు లేదని ఎద్దేవా చేశారు. బీజేపీ దగ్గర విషయం లేదు కాబట్టే 8 ఏళ్లుగా ప్రత్యర్థి పార్టీలపై దర్యాప్తు సంస్థలతో 'విషప్రయోగం' చేస్తున్న మాట నిజంకాదా అన్న కేటీఆర్, బీజేపీ దగ్గర సరుకు లేదు కాబట్టేఎమ్మెల్యేలను అంగడి సరుకులా కొని.. రాష్ట్ర ప్రభుత్వాలను కూలుస్తున్న మాట వాస్తవం కాదా? అని ప్రశ్నించారు. ఇతర రాష్ట్రాల్లో చేసినట్టుగా ఇక్కడా ప్రభుత్వాన్ని కూల్చాలని కుట్రచేసి 'ఆపరేషన్ లోటస్ ' బెడిసి కొట్టి అడ్డంగా దొరికిన దొంగలు బీజేపీ నేతలని మండిపడ్డారు. ఈ దేశంలో గత ఎనిమిదేళ్లలో ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికైన రాష్ట్ర ప్రభుత్వాలను కూల్చిన సిగ్గులేని చరిత్ర మీదని, దొంగలకు సద్దులు మోసిన బీజేపీ నేతలు, ఇప్పుడు సుద్దులు చెబితే నమ్మేదెవరన్నారు. మీ చేతిలోని కీలుబొమ్మలు సాగించే విచారణ ఎలా ఉంటుందో అందరికీ తెలుసన్న కేటీఆర్, ఎమ్మెల్యేల కొనుగోలు కుట్రల బండారంపై నిజమైన ప్రజాక్షేత్రంలో బీజేపీపై విచారణ ఎప్పుడో ప్రారంభం అయిందన్నారు. నేరం చేసినవాళ్లు ప్రజాకోర్టులో తప్పించుకోలేరన్నారు. ఈ విషయంలో సరైన సమయంలో బీజేపీపై తీర్పు చెప్పేందుకు యావత్ భారత సమాజం కూడా సిద్ధంగా ఉందని కేటీఆర్ అన్నారు.

# సైబరాబాద్ పోలీస్ సిబ్బందికి నూతన సంవత్సర శుభాకాంక్షలు

## సైబరాబాద్ పోలీస్ సిబ్బందికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన సీపీ



హైదరాబాద్, నవతరం: నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని సైబరాబాద్ పోలీసు కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, ఐపీఎస్., సిబ్బందితో కలిసి సైబరాబాద్ పోలీసు కమిషనరేట్ ఆవరణలో కేక్ కట్ చేసారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. పోలీసు సిబ్బంది అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సర వేడుకల్లో సైబరాబాద్ లిమిట్స్ లో ఎలాంటి అప్రశుతుల జరగకుండా జి రో యాక్సిడెంట్ డే గా నిలిచిందనారు. గతేడాది సైబరాబాద్ లో 12 శాతం క్రైమ్ రేట్ తగ్గిందన్నారు. ఈ సంవత్సరం కన్విక్షన్ల శాతం పెం చాలన్నారు. సిబ్బంది నూతన లక్ష్యాలను నిర్దేశించుకుని పని చేయా లన్నారు. సిబ్బంది ఈ ఏడాది డ్యూటీ పరంగా కుటుంబ పరంగా బాగుం డాలని కోరుకుంటున్నాను అన్నారు. సైబరాబాద్ జాయింట్ సీపీ అవినాష్ మహంతి, ఐపీఎస్., డిసిపి క్రైమ్స్ సింగనవార్ కల్మేశ్వర్, ఐపీఎస్., సైబరాబాద్ ట్రాఫిక్ డిసిపి టి శ్రీనివాసరావు, ఐపిఎస్., మాదాపూర్ డిసిపి శిల్పవల్లి, శంషాబాద్ డిసిపి జగదీశ్వర్ రెడ్డి, బాలానగర్ డిసిపి సందీప్, డిసిపి షీ టీమ్స్ కవిత, డిసిపి అడ్మిన్ ఇందిరా, సిఏఆర్ హెడ్ క్వార్టర్స్ ఏడిసిపి రియాజ్, లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్ సిబ్బంది, సిఏఓ లు గీత, చంద్రకళ, సైబరాబాద్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు భద్రారెడ్డి, జాయింట్ సెక్రెటరీ వెంకటయ్య, ఆర్గనైజేషన్ సెక్రటరీ కృష్ణారెడ్డి, సైబ రాబాద్ కోశాధికారి జి మల్లేశం, సీపీ ఆఫీస్ సిబ్బంది, సెక్షన్ల సిబ్బంది పాల్గొన్నారు.

## భాధ్యతలు చేపట్టిన మెడికల్ ఆఫీసర్లు



ఖమ్మం, జనవరి 2(నవతరం): కారేపల్లి మండల నూతన మెడికల్ ఆఫీసర్లుగా నియమితులైన అధికారులు సోమవారం ఆరోగ్య కేంద్రంలో భాధ్యతులుచేపట్టారు. మెడికల్ ఆఫీసర్గా భూక్య సురేష్, రెండవ మేడికల్ ఆఫీసర్గా టి. శ్రేష్ట నియమితులైయ్యారు. వారికి సీహెచ్వో భద్రయ్య నుంచి భాధ్యతులు స్వీకరించారు. ఇంతకాలం కారేపల్లి మండల మెడికల్ ఆఫీర్గా పనిచేసిన యాస. హనుమంతరావ మహబూబాబాద్ జిల్లా గార్ల మండలానికి బదిలీ అయ్యారు.





## శ్రీనివాస్ నగర్లో బీజేపీ జెండావిష్కరణ

కుత్బుల్లాపూర్, నవతరం: జగద్గిరిగుట్ట శ్రీనివాస్ నగర్ బస్ స్టాప్ నందు భారతీయ జనతా పార్టీ జెండా ఆవిష్కరణ జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కూన శ్రీశైలం గౌడ్, మెదక్ ఇంచార్జ్ మల్లారెడ్డి, మేకల సురేష్ రెడ్డి, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీఎం ను కలిసిన డీజీపీ అంజనీకుజమార్



హైదరాబాద్, నవతరం: రాష్ట్ర డిజిపిగా బాధ్యతలను స్వీకరించిన అనంతరం శనివారం ప్రగతి భవన్ లో ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావును మర్యాదపూర్వకంగా కలిశారు అంజనీ కుమార్. తనకు డిజిపిగా అవకాశం కల్పించినందుకు సీఎం కేసీఆర్ కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా డిజిపి అంజనీ కుమార్ కు సీఎం కేసీఆర్ శుభాకాంక్షలు తెలిపారు.



## నగరంలో 2వ అతిపెద్ద మల్టీలెవెల్ ఫ్లైఓవర్

హైదరాబాద్, నవతరం: వ్యూహాత్మక రహదారుల అభివృద్ధి కార్యక్రమం (SRDP)లో భాగంగా 263 కోట్ల వ్యయంతో హైదరాబాద్ లోని బొటానికల్ గార్డెన్, కొత్తగూడ మరియు కొండాపూర్ జంక్షన్ ల వద్ద నిర్మించిన 2వ అతిపెద్ద మల్టీ లెవల్ ఫ్లైఓవర్ ను మంత్రి సబితా ఇంద్రారెడ్డి తో కలిసి ప్రారంభించారు పురపాలక శాఖ మంత్రి కేటీఆర్. ఈ కార్యక్రమంలో ఎంపీ డాక్టర్ రంజిత్ రెడ్డి, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, ఎమ్మెల్సీ సురభి వాణీదేవి, మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న కేసీఆర్: రేవంత్‌రెడ్డి



హైదరాబాద్, జనవరి 2(నవతరం): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధిపత్య పోరులో సర్పంచ్‌లు సమిధలు అవుతున్నారని పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి అన్నారు. సర్పంచ్‌ల కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకే ధర్నాకు పిలుపునిచ్చామని తెలిపారు. రాష్ట్రంలో గ్రామ పంచాయితీలకు నిధుల విడుదల విషయంలో తెలంగాణ ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిని నిరసిస్తూ ధర్నా చౌక్‌లో 'రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన్' పేరిట టీపీసీసీ ధర్నాకు పిలుపునిచ్చింది. అయితే, ధర్నాకు అనుమతిలేదంటూ ఎక్కడికక్కడ నేతలను పోలీసులు అడ్డుకున్నారు. ఈ నేపథ్యంలో రేవంత్ రెడ్డిని సైతం పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. సాయంత్రం బొల్లారం పోలీస్‌స్టేసన్ నుంచి విడుదలైన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత పల్లె సీమలే పట్టుకొమ్మలన్నారు. ఆ స్ఫూర్తితోనే గ్రామ పంచాయితీ వ్యవస్థలను ఏర్పాటు చేసి పరిపాలన అధికారాలతోపాటు నిధుల వినియోగంలో సర్వాధికారాలను సర్పంచ్‌లకు కట్టబెట్టారు. ఆ తర్వాత రాజీవ్‌గాంధీ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు 73, 74 రాజ్యాంగ సవరణ ద్వారా నిధులను గ్రామపంచాయితీలకు బదిలీ చేస్తూ గ్రామాభివృద్ధికి మంజూరు అయ్యే నిధుల వినియోగాన్ని సర్పంచ్, ఉపసర్పంచ్‌లకు అప్పజెప్పారు. ఆ స్ఫూర్తితో కాంగ్రెస్ పార్టీ పరిపాలనను అందిస్తే. తెలంగాణకు కేసీఆర్ ముఖ్యమంత్రి అయిన తర్వాత గ్రామీణ వ్యవస్థలను, పంచాయితీరాజ్ సంస్థలను నాశనం చేశారు. గుత్తాధిపత్యంగా అధికారులను గుప్పిట్లో పెట్టుకున్నారు. గ్రామపంచాయితీల నిర్వహణ కోసం ఇవ్వాల్సిన నిధులను ఒక్కరోజు కూడా ఆలస్యం చేయబోమని శాసనసభలో చెప్పారు. గ్రామసర్పంచ్‌లకు చెందాల్సిన దాదాపు రూ. 35వేల కోట్ల నిధులను రాష్ట్ర ప్రభుత్వం దొంగలించింది. ఇది చట్టవిరుద్ధం. నియమ నిబంధనలను ఉల్లఘించి కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులను రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంది అని రేవంత్ అన్నారు. నిధులను విడుదల చేయకపోవడం ద్వారా గ్రామపంచాయితీ వ్యవస్థను రాష్ట్ర ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని రేవంత్ ఆరోపించారు. పారిశుద్ధ్య కార్మికులకు జీతాలు, కరెంట్ బిల్లులు చెల్లించేందుకు నిధులు లేకుండా చేశారు. బిల్లులు పెండింగ్‌లో ఉండటంతో సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. కేసీఆర్ అవినీతి, అహంకారంతో రాష్ట్రంలో పంచాయితీరాజ్ వ్యవస్థ మొత్తం కుప్పకూలిపోయింది. అందుకే సర్పంచ్‌ల కోసం అండగా నిలబడి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకే ధర్నాకు పిలుపునిస్తే. కాంగ్రెస్ కార్యకర్తలను అక్రమంగా నిర్బందించారు. ప్రజాస్వామ్యంలో నిరసన తెలపడం ప్రజల హక్కు. నిరసన తెలిపే అవకాశం కూడా లేకుండా అరెస్టులు, గృహనిర్బంధాలు చేస్తున్నారు. అయినా మా పోరాటం ఆగదు. ధర్నా చౌక్ వద్ద ఆందోళనలను కొనసాగిస్తాం. బిల్లుల కోసం సర్పంచ్‌లు మంత్రులను నిలదీయాలని కోరుతున్నాం. మంత్రుల కార్యక్రమాలను అడ్డుకోవాలని సర్పంచ్‌లకు విజ్ఞప్తి చేస్తున్నాం. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిధులను పంచాయితీ ఖాతాల్లో వెంటనే జమచేయాలి. ఆత్మహత్య చేసుకున్న సర్పంచ్, ఉపసర్పంచ్‌ల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి అని రేవంత్ డిమాండ్ చేశారు.

# అయ్యప్ప స్వామి నామ స్మరణలతో మారుమోగిన చర్లపల్లి

### వైభవంగా జరిగిన

### అయ్యప్ప స్వామి మహాపడిపూజ మహోత్సవం



హైదరాబాద్, నవతరం: నగర మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ అద్వర్యంలో నిన్న చర్లపల్లి డివిజన్ లోని సిరి గార్డెన్స్ వేదికగా శ్రీ అయ్యప్ప స్వామి మహాపడిపూజ వేద మంత్రోచ్చరణాల మద్య వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ పుష్పగిరి శారదా లక్ష్మి నృసింహ్మా స్వామి వారుపాల్గొని ప్రత్యేక పూజలు చేసారు.. నగర మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ సకుటుంబ సమేతంగా అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి సేవలో పాల్గొన్నారు. మండల పడి పూజ సందర్భంగా రంగు రంగుల పూలతో అందంగా అలంకరించారు. బొంతు రామ్మోహన్ - శ్రీదేవి దంపతులు స్వామివారికి పంచామృతాలతో అభిషేకం చేశారు. అనంతరం మెట్లపూజ నేత్రపర్వంగా సాగింది. ఈ సందర్భంగా అయ్యప్ప శరణు ఘోష దీక్షాపరుల నృత్యాలతో దేవాలయ ప్రాంగణం మార్మోగింది ఈ పడిపూజ మహోత్సవానికి ఉప్పల్ నలుమూలల నుండి పెద్ద ఎత్తున అయ్యప్ప స్వాములు, భక్తులు హాజరయ్యారు అంతకుముందు మండపంలో పల్లకి సేవ నగర సంకీర్తన సాగింది. ఈ సందర్భంగా బొంతు రామ్మోహన్ మాట్లాడుతూ స్వామివారి పడిపూజ మహోత్సవం నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ప్రజలపై అయ్యప్ప స్వామివారి కృప, చల్లనిచూపు తప్పక ఉంటుందని పేర్కొన్నారు. ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని స్వామివారిని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్, సివిల్ సప్లైస్ కార్పోరేషన్ మాజీ చైర్మెన్ మారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మెడికల్ సర్వీసెస్ %ఁ% ఇన్ఫ్రా స్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పోరేషన్ ఛైర్మెన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, యువ నాయకులు కర్నాటి విద్యసాగర్, నేవూరి దర్మెందర్ రెడ్డి, రెడ్కో చైర్మెన్ వై సతీష్ రెడ్డి, మాజీ కార్పోరేషన్ చైర్మెన్ సామ వెంకట్ రెడ్డి, యువ నాయకులు రామేశ్వర్ గౌడ్, కార్పోరేటర్లు స్వర్ణరాజ్ శివమణి, బన్నాల గీతా ప్రవీణ్, మాజీ కార్పోరేటర్లు గొల్లూరి అంజయ్య, గంధం నాగేశ్వర్ రావు, మేకల హన్మంత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# బిజేపి నేతల శ్రీవారి వైకుంఠ ద్వార దర్శనం



హైదరాబాద్, జనవరి 2(నవతరం): వైకుంఠ ఏకాదశి సందర్భంగా తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం అర్ధరాత్రి నుంచే వైకుంఠ ద్వార దర్శనాలు ప్రారంభం అయ్యాయి. ఆదివారం అర్ధరాత్రి దాటాకి 1. 40 గంటల నుంచి శ్రీవారి వైకుంఠ ద్వార దర్శనం ప్రారంభం అయ్యాయి. కైంకర్యాల అనంతరం వేకువజాము 1. 45 గంటల నుంచి భక్తులకు వైకుంఠ ద్వార దర్శనాలు మొదలయ్యాయి. ఇప్పటికే పరిమళ పుష్పాలు. విద్యుత్తు దీప కాంతులో శ్రీవారి ఆలయం శోభాయమానంగా వెలుగులీనుతోంది. ఇదిలా ఉండగా రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గానికి చెందిన బిజెపి సీనియర్ నేత రాష్ట్ర నాయకులు నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి వైకుంఠ ఏకాదశి సందర్భంగా తిరుపతిలో సతీసమేతంగా శ్రీవారి దర్శనం చేసుకున్నట్లు షాద్‌నగర్ స్థానిక మీడియాకు తెలిపారు. అదే విధంగా బిజెపి ఎమ్మెల్యే ఈటెల రాజేందర్, రాజ్యసభ సభ్యులు లక్ష్మణ్ తదితరులతో కలిసి దర్శనం చేసుకున్నట్లు ఈ సందర్భంగా పేర్కొన్నారు.

WANTED REPORTERS
నవతరం
తెలుగు దినపత్రిక
జర్నలిస్ట్ కావాలన్న
కోరిక ఉందా...
ఐతే నవతరం మీ కోసం
అద్భుతమైన అవకాశం కల్పిస్తుంది.
వివరాలకు :9100357326
navataramtelugudaily@gmail.com



## హ్యాపీ న్యూ ఇయర్ 2023

### 2023 నూతన సంవత్సర వేడుకలను సిబ్బంది - పౌరులతో జరుపుకున్న సైబరాబాద్ సీపీ

సైబరాబాద్, నవతరం: సైబరాబాద్ పోలీస్ కమీషనర్ స్టీఫెన్ రవీంద్ర, ఐపీఎస్., 2023 నూతన సంవత్సర వేడుకలను తమ సిబ్బంది, పౌరులతో కలిసి గచ్చిబౌలిలోని టీ హబ్ వద్ద జరుపుకున్నారు. నూతన సంవత్సర వేడుకలను నిర్వహించడానికి వారి బృందం కృషికి పోలీసు సిబ్బంది అందరినీ అభినందించారు. సైబరాబాద్ సీపీ అధికారులు, సిబ్బంది, పౌరులందరితో కలిసి తమ పరిధిలో నూతన సంవత్సర కేక్ కటింగ్ వేడుకలో పాల్గొన్నారు. సైబరాబాద్ సీపీ నూతన సంవత్సర బందోబస్తు ఏర్పాట్లను 31.12.2022 అర్ధరాత్రి నుండి 01.01.2023 తెల్లవారుజాము వరకు సమీక్షించారు. సైబరాబాద్ సీపీ స్టీఫెన్ రవీంద్ర, ఐపీఎస్, గచ్చిబౌలిలోని టీ హబ్ వద్ద జరిగిన కేక్ కటింగ్ వేడుకల్లో పాల్గొని సిబ్బందికి, ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన సంవత్సర వేడుకలు, ప్రమాదాలు జరగకుండా సైబరాబాద్ పోలీసులు ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నారన్నారు. సిపి వెంట సైబరాబాద్ ట్రాఫిక్ డిసిపి టి శ్రీనివాసరావు, ఐపీఎస్., మాదాపూర్ డిసిపి శిల్పవల్లి, ఏ డీసీపీలు, ఏసీపీలు ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.



## రేవంత్ రెడ్డి అరెస్ట్.!!

హైదరాబాద్, జనవరి 2(నవతరం): టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డిని పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. సర్పంచ్ విధుల సమస్యపై సోమవారం ధర్నాచౌక్ వద్ద ధర్నా చేపడతామని టీ కాంగ్రెస్ పిలుపు నేపథ్యంలో ముందస్తుగా ఆయనను హౌస్ అరెస్ట్ చేశారు. దీంతో పోలీసులు, ప్రభుత్వం తీరుపై రేవంత్ మండిపడ్డారు. ఎలాగైనా ధర్నాలో పాల్గొంటానని స్పష్టం చేశారు.

# బిఆర్ఎస్, బిజెపి పార్టీలు నా ఫోన్ ట్యాప్ చేస్తున్నాయి

**ఎమ్మెల్యే కోనేరు కోనప్ప నీ గుండాగిరి నడవదు**

**పల్లా రాజేశ్వర్ రెడ్డి రైతులకు క్షమాపణ చెప్పాలి**

**డా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్**
**రాష్ట్ర అధ్యక్షులు, బహుజన్ సమాజ్ పార్టీ**
















హైదరాబాద్, నవతరం: బిఆర్ఎస్, బిజెపి ప్రభుత్వాలు, కుట్రపూరితంగా ప్రశ్నించే గొంతును అణచివేయడానికి ఫోన్ ట్యాపింగ్ కు పాల్పడుతున్నాయని నా ఆపిల్ మొబైల్ కూడా ట్యప్ చేస్తున్నారని యాపిల్ సంస్థ నాకు మెయిల్ పంపిందని డా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆరోపించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బిసి,ఎస్సి,ఎస్టి,మైనారిటి ప్రజలను చైతన్యవంతం చేస్తున్నానని, బహుజన రాజ్యం కోసం పోరాటం చేయడం జీర్ణించుకోలేక, రోజురోజుకు బిఎస్పికి పెరుగుతున్న ఆదరణ తట్టుకోలేక ఇలాంటి నేరపూరిత చర్యలకు పాల్పడుతున్నారని ఆయన తెలిపారు. బిఎస్పి పార్టీ అంటే ఎందుకింత భయమని ప్రశ్నించారు. ఇజ్రాయెల్ వంటి దేశాల నుండి వందల కోట్లతో అత్యాధునిక సాఫ్ట్ వేర్ కొనుగోలు చేసి ఫోన్ ట్యాప్ చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రశ్నించిన జర్నలిస్టులు, ప్రజాసంఘాల నాయకులు, రాజకీయ నాయకుల ఫోన్లు ట్యాపింగ్ చేస్తున్నారని, బిజెపి, బిఆర్ఎస్ కలిసి ఈ పని చేస్తున్నాయని ఆయనన తెలిపారు. 300ల రోజుల బహుజన రాజ్యాధికార యాత్ర రెండవ విడతలో భాగంగా ఈ రోజు 154వ రోజు యాత్ర కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గంలో ప్రారంభమైంది. యాత్రలో భాగంగా కాగజ్ నగర్ పట్టణంలోని పలు కాలనీల్లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ, రైతు స్వరాజ్య వేదిక నాయకులను ఉద్దేశించి తెలంగాణ మంత్రి పల్లా రాజేశ్వర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఆయన ఖండించారు. వెంటనే పల్లా రాజేశ్వర్ రెడ్డి రైతులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు, లేదంటే బిఆర్ఎస్ పార్టీని రైతులు, ప్రజలే ఉరికిచ్చి సాగనంపుతారని హెచ్చరించారు. తెలంగాణ ప్రభుత్వం తెచ్చిన ధరణి పోర్టల్ దొంగల కోసమేనని ఆయన విమర్శించారు. ధరణితో వందల ఎకరాలు కబ్జా చేసి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. బహుజన రాజ్యంలో ధరణి పోర్టల్ రద్దు చేస్తామన్నారు. తెలంగాణ ప్రభుత్వం పోడు భూములకు పట్టాలిస్తామని చెప్పి, సర్వే పేరుతో కాలయాపన చేస్తుందని, గిరిజనులకు న్యాయం చేయాలనే చిత్తశుద్ధి ప్రభుత్వానికి లేదని మండిపడ్డారు. అదేవిధంగా పెరిగిన జనాభా ప్రకారం బిసి,ఎస్సి,ఎస్టి మైనారిటీల రిజర్వేషన్లు పెంచాలని డిమాండ్ చేశారు. మైనారిటీల వక్ఫ్ బోర్డు భూములను ప్రభుత్వం అన్యాక్రాంతం చేస్తుందని పేర్కొన్నారు. పోలీస్ రిక్రూట్ మెంట్ లో ఎస్ఐ, కానిస్టేబుల్ నియామకాల్లో ప్రభుత్వం నిరుద్యోగ యువతకు అన్యాయం చేసిందన్నారు. వెంటనే లాంగ్ జంప్ ఈవెంట్ రద్దుచేసి, షాట్ పుట్, రన్నింగ్ చేసిన వారికి తుది పరీక్ష రాసే అవకాశం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. సిర్పూర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే కోనేరు కోనప్ప ఆగడాలు ఎక్కువయ్యాయని ఆరోపించారు. బిఎస్పి పార్టీ జెండాలు కడితే తీసేస్తున్నారని ఆరోపించారు. ప్రశ్నించిన వారిపై కేసులు పెడుతూ భయాందోళనకు గురి చేస్తున్నారని ఆరోపించారు. నియోజకవర్గంలో పేదల భూములను, నోటిఫైడ్ భూములను ఎమ్మెల్యే అనుచరులు కబ్జా చేస్తున్నారని ఆరోపించారు. కోనేరు కోనప్పకు ధైర్యం ఉంటే అభివృద్ధి పనులపై దమ్ముంటే చర్చకు రావాలని, పిరికిపంద చర్యలు మానుకోవాలని హెచ్చరించారు. గుట్కా దందాలు, సర్పంచులను సస్పెండ్ చేసి బెదిరింపులకు పాల్పడితే చూస్తూ ఊరుకోమన్నారు. బిఆర్ఎస్ పార్టీ అవినీతిని ప్రజలకు విప్పి చెప్పి అక్రమంగా సంపాదించిన సొమ్మంతా అమరవీరుల స్థూపం ముందు కక్కిస్తామని హెచ్చరించారు. యాత్రలో భాగంగా సంజీవయ్య కాలనీ,కౌసర్ నగర్, అంబేద్కర్ చౌక్, ఎస్.పి.ఎం పేపర్ మిల్ ప్రాంతాల్లో పర్యటించారు. చెక్ పోస్టు నుండి అంబేద్కర్ చౌక్ వరకు బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. అంబేద్కర్ చౌక్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాల అర్పించారు. యాత్రలో భాగంగా ఇతర పార్టీల నుండి మహిళలు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి సీడం గణపతి,జిల్లా అధ్యక్షులు ఆకుల.సంతోష్ కుమార్,నియోజకవర్గ ఇంచార్జి అర్షద్ హుస్సేన్,నియోజకవర్గ అధ్యక్షులు రాంప్రసాద్,ట్రెజరర్ నవీన్,మహిళా కన్వీనర్ సీడం జ్యోతి,అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

---



# ఘనంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు

యాదగిరిగుట్ట, జనవరి 2(నవతరం): ఏకాదశి వేడుకలు సోమవారం ప్రారంభమయ్యాయి. తెలుగు రాష్ట్రాల్లోని ప్రముఖ దేవాలయాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి. తెల్లవారు నుంచే భక్తులు ఆలయాలకు పోటెత్తారు. తిరుమల, యాదాద్రి, వేములవాడ, అన్నవరం, భద్రాచలం, విజయవాడ, మంగళగిరి, ధర్మపురి ఆలయాల్లో భక్తులతో కిటకిటలాడుతున్నాయి. స్వామివారి దర్శనానికి ప్రధాన ఆలయాల్లో భక్తులు పోటెత్తారు. భక్తులకు యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి ఉత్తరద్వార దర్శనమిస్తున్నారు. ఇక తిరుమలలో శ్రీవారి ఉత్తర ద్వార దర్శనం కొనసాగుతోంది. టోకెన్ ఉన్న భక్తులకే ఉత్తర ద్వార దర్శనానికి అనుమతిస్తున్నారు. రోజుకు 80 వేల మంది భక్తులకు శ్రీవారి దర్శనం కల్పించనున్నారు. సిఫార్సు లేఖలు, ప్రివిలేజ్ దర్శనాలు రద్దు చేశారు. పశ్చిమ గోదావరి జిల్లాలోని ద్వారకా తిరుమలలో ఘనంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు జరుగుతున్నాయి. ఉత్తర ద్వారం గుండా చిన వెంకన్న భక్తులకు దర్శనమిస్తున్నారు. గోవింద నామస్మరణలతో ఆలయాలు మారుమోగుతున్నాయి. భద్రాద్రి రామాలయంలో కూడా ఘనంగా ముక్కోటి ఏకాదశి ఉత్సవాలు జరుగుతున్నాయి. ఉత్తర ద్వారం గుండా సీతారాములు భక్తులకు దర్శనమిస్తున్నారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా తిరుమల కొండకు వీఐపీల తాకిడి పెరిగింది.

# సర్పంచుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

### రేవంత్ రెడ్డి అక్రమ అరెస్ట్ ని తీవ్రంగా ఖండించిన ..డా. సత్యం శ్రీరంగం



కూకట్ పల్లి నవతరం : రాష్ట్రంలోని సర్పంచుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని టిపిసిసి సభ్యులు డాక్టర్ సత్యం శ్రీరంగం డిమాండ్ చేశారు. సోమవారం సర్పంచ్ ల సమస్యలపై తెలంగాణ రాష్ట్ర రాజీవ్ గాంధీ పంచాయతీరాజ్ సంఘటన ఆధ్వర్యంలో ఇందిరా పార్క్ వద్ద ధర్నాకు పిలుపునిచ్చిన నేపథ్యంలో ధర్నాను అణిచివేయాలని రాష్ట్ర ప్రభుత్వం టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి తో పాటు పలువురు ముఖ్య కాంగ్రెస్ నాయకుల అక్రమ అరెస్టులను ఆయన తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ పెండింగ్ బిల్లులు విడుదల చేసి సర్పంచులను, గ్రామాల అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. ఓవైపు నిధులు ఇవ్వకపోగా.. కేంద్రం ఇచ్చిన నిధులను రాష్ట్ర సర్కార్ పక్కదోవ పట్టిస్తోందని ఆరోపించారు. బిఆర్ ఎస్ 15వ ఆర్థిక సంఘం నిధులను పక్కదోవ పట్టించిందని ప్రతి నెల ఇవ్వాల్సిన 250 కోట్ల విడుదలకు రాష్ట్ర ప్రభుత్వం అనాసక్తి చూపుతోందన్నారు. సర్పంచ్ లకు అండగా కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్య యుతంగా పోరాటం చేస్తుంటే పోరాటాన్ని అణచివేయాలని రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ నాయకుల్ని అరెస్ట్ చేయటం చాలా దారుణం అన్నారు. కాంగ్రెస్ పార్టీ సర్పంచులకు అండగా ఉంటుందని వారికి నిధులు వచ్చేదాకా పోరాటం చేస్తుందన్నారు. అనేక మంది సర్పంచులు అప్పుల పాలయ్యి నిధులు రాక ఆత్మ హత్యలు చేసుకుంటున్నారని సర్పంచుల ఆత్మహత్యలకు బారాస ప్రభుత్వమే కారణమన్నారు. అనేక మంది సర్పంచ్ లు బిక్షాటన చేస్తున్నారని దీనికి బాధ్యత వహించాల్సింది రాష్ట్ర ప్రభుత్వమే అన్నారు.

## బొగ్గు రైలు ఢీకొని వ్యక్తి మృతి: కొండారెడ్డి.బత్తుల



చంద్రుగొండ, జనవరి 2(నవతరం) : చంద్రుగొండ మండలంలోని జరుపుల తండాలో గూడ్స్ రైలు ఢీకొన్న ప్రమాదంలో యువకుడు మృతి చెందిన సంఘటన సోమవారం చోటు చేసుకుంది. గ్రామస్తులు తోటి సహచరులు తెలిపిన కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి. బీహార్ కు చెందిన రవికిషన్ సహాని (20)అదే రాష్ట్రానికి చెందిన మరి కొంతమందితో కలిసి కొద్దికాలం క్రితం తుంగారం పంచాయితీలో కూలీపనుల నిమిత్తం జామాయిల్ చెట్లను నరికేందుకు వచ్చారు. ఈ క్రమంలో మృతుడు సోమవారం తెల్లవారుజామున బహిర్భూమికి వెళ్లేందుకు పక్కనే ఉన్నా రైలు పట్టాలు దాటేందుకు ప్రయత్నం చేసాడు. అదే సమయంలో మెరుపు వేగంతో వచ్చిన రైలు రవి కిషన్ ను ఢీకొట్టింది. దీంతో అక్కడికక్కడే దుర్మరణం పాలయ్యాడు. మృతుడి తండ్రి ఉమేష్ ఫిర్యాదు మేరకు కొత్తగూడెం రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# రైల్వే ప్రయాణం ఇక ఈజీ.. జనరల్ టికెట్ బుకింగ్‌కూ యాప్.. ఏం చేయాలంటే

బస్సులు, ఆటోలతో పోలిస్తే రైలు ప్రయాణం సేఫ్.. ఖర్చు తక్కువ. టైం కూడా కలిసి వస్తుంది. సమీప పట్టణాలు, నగరాల్లో విద్యాభ్యాసం చేసే విద్యార్థులు, ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థల్లో పని చేసేవారు, చిన్న చిన్న వ్యాపారులు సైతం రైలు ప్రయాణం ద్వారా తమ నిర్దేశిత ప్రాంతానికి వెళ్లడానికి ప్రాధాన్యం ఇస్తుంటారు. ఇలా ప్రతి రోజూ రైలులో వెళ్లేవారు జనరల్ బోగీల్లోనే ప్రయాణం చేస్తారు. జనరల్ బోగీల్లో ప్రయాణానికి రైలు రావడానికి ముందు టికెట్లు ఇస్తారు. ఒక్కోసారి టికెట్ బుకింగ్ సెంటర్ దగ్గర జనం రద్దీ ఉంటే టికెట్ కొనుక్కోవడం కష్ట సాధ్యంగా మారుతూ ఉంటుంది.అయినా ఇప్పుడు అంతా స్మార్ట్ ఫోన్.. అందులో యాప్‌లతో మనకు అవసరమైన పనులు పూర్తి చేసుకునే వెసులుబాటు ఉంది. రోజూ ప్రయాణించే వారికి వెసులుబాటు కల్పించడానికి భారతీయ రైల్వేస్ తీసుకొచ్చింది యూటీఎస్ (అన్ రిజర్వ్‌డ్ టికెట్ బుకింగ్ సిస్టమ్) యాప్.యూటీఎస్ యాప్ ఇన్‌స్టలేషన్ ఇలాస్మార్ట్ ఫోన్ యూజర్లు తమ ఫోన్‌లో గూగుల్ ప్లేస్టోర్ ద్వారా యూటీఎస్ యాప్ ఇన్‌స్టల్ చేసుకుంటే సరి. మీ ఫోన్‌లోని జీపీఎస్ ఆధారంగా ఈ యూటీఎస్ యాప్ పని చేస్తుంది. ఇప్పటి వరకు నిర్ణీత దూరంలో ఉంటేనే ఈ యాప్ ద్వారా టికెట్ బుక్ చేసుకోవచ్చు. సబర్బన్ ప్రాంతాల వారు తమ పరిధిలోని రైల్వే స్టేషన్‌కు ఇప్పటివరకు రెండు కి.మీ. దూరంలో ఉంటే.. తాము వెళ్లే రైల్వే స్టేషన్‌కు ఈయాప్ ద్వారా టికెట్ బుక్ చేసుకునే వారు. దాన్ని ఐదు కి.మీ. దూరానికి పెంచేసింది




రైల్వేశాఖ.టికెట్ బుకింగ్ పరిమితి పెంచేందుకు జోన్లకు స్వేచ్ఛఇతర ప్రాంతాల్లో 20 కి.మీ. దూరం నుంచి కూడా టికెట్ బుక్ చేసుకోవడానికి అనుమతి ఇచ్చింది రైల్వేశాఖ. పరిస్థితిని బట్టి దూరం పెంచుకోవడానికి జోన్లకు కూడా పర్మిషన్ ఇచ్చింది. ఈ నేపథ్యంలో సబర్బన్ ప్రాంతాల్లో గరిష్టంగా 10 కి.మీ. దూరం నుంచి టికెట్ బుకింగ్‌కు దక్షిణ మధ్య రైల్వే (ఎస్సీఆర్) అనుమతి ఇస్తున్నది.యూటీఎస్ యాప్ డౌన్‌లోడ్ ఇలాస్మార్ట్ ఫోన్ యూజర్లు గూగుల్ ప్లే స్టోర్‌లోకి వెళ్లి.. యూటీఎస్ యాప్ డౌన్‌లోడ్ చేసుకోవాలి. యాప్ ఓపెన్ అయ్యాక పేరు, పుట్టిన తేదీ, ఫోన్ నంబర్, పాస్‌వర్డ్ తదితర వివరాలు నమోదు చేశాక వచ్చే ఓటీపీ రికార్డు చేస్తే మీ ఖాతా నమోదు ప్రక్రియ ప్రారంభం అవుతుంది. ఫోన్ నంబర్, పాస్‌వర్డ్‌తో లాగిన్ అయితే జనరల్ టికెట్ బుకింగ్, ప్లాట్‌ఫామ్ టికెట్ బుకింగ్, క్విక్ బుకింగ్, సీజనల్ బుకింగ్, క్యూఆర్ బుకింగ్, క్యాన్సిలేషన్ తదితర ఆప్షన్లు కనిపిస్తాయి. యూటీఎస్ యాప్‌ను ఆండ్రాయిడ్, ఐఓఎస్ స్మార్ట్ ఫోన్ యూజర్లు ఫ్రీగా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. టికెట్ బుక్ చేశాక పేటీఎం, మొబిక్విక్, ఆర్- వ్యాలెట్, ఇంటర్నెట్ ద్వారా మనీ పే చేయొచ్చు.ఇలా టికెట్ బుకింగ్ జనరల్ బోగీ టికెట్ల కోసం యాప్‌లోని నార్మల్ బుకింగ్ ఆప్షన్ ఎంచుకోవాలి. మీరు ప్రయాణిస్తున్న రైల్వే స్టేషన్ లేదా దాని కోడ్, మీరు వెళ్లాల్సిన రైల్వే స్టేషన్ లేదా దాని కోడ్, వెళ్లే ప్రయాణికుల సంఖ్య , ప్యాసింజర్ ట్రైనా.. ఎక్స్ ప్రెస్ ట్రైనా అనే వివరాలు పేర్కొనాలి. ప్లాట్‌ఫామ్ టికెట్ ఆప్షన్‌లోకి వెళ్లి రైల్వే స్టేషన్ నంబర్, టికెట్ల సంఖ్య నమోదు చేయాలి.క్యూఆర్ కోడ్‌తో ఇలా టికెట్ బుకింగ్ కొన్ని రైల్వే స్టేషన్లలో క్యూఆర్ కోడ్ ఏర్పాటు చేస్తున్నారు. ఇటువంటి ఫెసిలిటీ ఉన్న స్టేషన్‌కు వెళ్లి క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి, మీరు చేరుకోవాల్సిన రైల్వే స్టేషన్ పేరు, కోడ్ ఎంటర్ చేసి.. మొత్తం ప్రయాణికుల సంఖ్య నమోదు చేస్తే టికెట్లు వచ్చేస్తాయి. పేపర్/పేపర్‌లెస్ టికెట్ తీసుకునే ఆప్షన్ ఉంది.ఈ-వాలెట్ / ఆన్‌లైన్‌లో మనీ పే చేయొచ్చు. మీరు మనీ చెల్లించాక టికెట్ బుక్ అయినట్లు మెసేజ్ వస్తుంది. యాప్ డాష్‌బోర్డులోకి వెళ్లి షో టికెట్ ఆప్షన్ నొక్కితే మీ టికెట్ చూసుకోవచ్చు.

# రెట్టింపైన స్విగ్గీ నష్టాలు.. తప్పని మరిన్ని లే-ఆఫ్స్




ఆన్‌లైన్ ఫుడ్ డెలివరీ ప్లాట్‌ఫామ్ స్విగ్గీలో మలి విడత లే-ఆఫ్స్ ఉన్నాయా?.. అంటే సంస్థ మేనేజ్మెంట్ నుంచి అవుననే సమాధానమే వస్తున్నది. 2021 ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే 2022లో నష్టాలు రెట్టింపయ్యాయి. 2021లో రూ.1,617 కోట్ల నుంచి 2022లో రూ.3,629 కోట్లకు నష్టాలు పెరిగాయి. 2022 ఆర్థిక సంవత్సరంలో మొత్తం ఖర్చులు 131 శాతం పెరిగి రూ.9,574.5 కోట్లకు చేరాయి.సంస్థ నష్టాలు రెట్టింపైన నేపథ్యంలో స్విగ్గీ అధికార ప్రతినిధి ఒక ప్రకటన చేస్తూ.. స్విగ్గీలో ఎటువంటి లే-ఆఫ్స్ లేవు. అక్టోబర్‌లో అన్ని స్థాయిల్లో ఉద్యోగుల పనితీరు, పెర్ఫార్మెన్స్ మదింపు పూర్తి చేశాం. అన్ని స్థాయిల ఉద్యోగులకు రేటింగ్స్, ప్రమోషన్లు కల్పించాం. ప్రతి స్థాయిలోనూ పనితీరు ఆధారంగా ఉద్యోగుల తొలగింపు ఉంటుంది అని పేర్కొన్నారు. జనవరి నుంచి 250 మందికి పైగా సిబ్బందిని స్విగ్గీ తొలగిస్తుందని గత నెలలో వార్తలొచ్చాయి. మొత్తం సంస్థ సిబ్బందిలో ఐదు శాతం మందికి ఉద్వాసన పలుకుతుందని ఆ వార్తల సారాంశం. 2021లో రూ.2,547 కోట్ల ఆదాయం సంపాదించుకున్న స్విగ్గీ.. 2022లో 2.2 రెట్లు పెంచుకుని రూ.5,705 కోట్లకు చేరుకున్నది. మొత్తం కంపెనీ ఖర్చుల్లో ఔట్ సోర్సింగ్ సపోర్ట్ కాస్ట్ 24.5 శాతం ఉంటుందని ఎన్‌ట్రాకర్ అనే సంస్థ అంచనా. ఔట్ సోర్సింగ్ సపోర్ట్ కాస్ట్ విభాగం ఖర్చులు 2021లో రూ.1,031 కోట్లు కాగా, 2022లో రూ.2,350 కోట్లకు (2.3 రెట్లు) పెరిగింది. అడ్వర్టైజింగ్, ప్రమోషనల్ ఖర్చులు నాలుగు రెట్లు పెరిగి రూ.1,848.7 కోట్లకు చేరాయి.ఇన్వెస్టర్ సంస్థ ఇన్‌వెస్కో సారథ్యంలో 700 మిలియన్ డాలర్ల నిధులు సమకూర్చుకున్న తర్వాత 2022 చివరి త్రైమాసికంలో స్విగ్గీ డెకాకార్న్ (10 బిలియన్ డాలర్లు, అంతకంటే ఎక్కువ విలువ పెట్టుబడులు ఉన్న స్టార్టప్ సంస్థ) హోదా తెచ్చుకున్నది.